The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును

సంవత్సర చందా రూ॥ ౭
అర్ధ సం॥ ,, ౩-౧౨-౦
విడిప్రతిక ౦-౧-౪

103337

హైదరాబాదు దక్కన్
Golconda Patrika. Hyderabad, Dn.

ఒకవారము తరువాత ప్రతిపత్రిక కోరిన వెలకు పరిమితిలేదు.

సంపుటము ౭ | శా. శ. ౧౮౫౪ అంగీరస నామ సం॥ర భాద్రపద బ॥ ౬ బుధవారము 21-9-32 | సంచిక ౩౯

దేవదాసు గాంధీగారి ప్రకటనము

"గాంధీజీ సజీవుడైయున్నను లేకున్నను అస్పృశ్యత తొలగిపోవలెను"

మహాత్మాగాంధిగారి కుమారుడగు దేవదాసు గాంధిగారు యీ క్రిందిరీతి నొక ప్రకటన గావించిరి.

ఉపవాసదీక్షకు అపార్థమును బ్రిటిషు ప్రధాన మంత్రిగారు కల్పించిరి. ఇది నేను సహింపజాలను. అట్టి యున్నతాధికార పదవి యందున్నవారు చెప్పకలసిన మాటకాదు. గత సంవత్సరము లండనులో సభ జరిగినప్పుడుకూడ గాంధిగారు నిజముగా విస్పష్టముగా మాట్లాడుచున్నారా లేదా యని మక్డోనల్డుగారు శంకించియుండిరి. గాంధిగారికి నిష్కల్మషమైన సంకల్పములు కలవని యాయన నమ్మలేదు. అట్టి అపనమ్మకమునే ప్రస్తుతముకూడ వెల్లడించిరి. కాబట్టి రౌండుటేబిలు సభలో వారు కలసి మెలసి మనసువిప్పి మాట్లాడియుండలేదనుటలో వింతలేదు. బ్రిటిషు ప్రధానమంత్రిగారి యభిప్రాయములు తప్పని భారతదేశములోని యున్నతాధికారులును, నూతన సంస్కరణ విముఖత్వముగల పత్రికలుగూడ ఖండించి చెప్పెను.

నా తండ్రిగారు పూనిన దీక్షనుగూర్చి విని నప్పుడు నా కాశ్చర్యము కలుగలేదు; గాని హృదయము కంపించెను. నిమ్నజాతుల ప్రాతినిధ్యముల విషయములో ఆయనయొక్క అభిప్రాయమును స్పష్టముగా సూచించెను. ఏ సంఘమునకైనను, ఏ మతమువారికైనను ప్రత్యేక నియోజకవర్గము లుండుట ఆయనకు గిట్టదు. దేశమును అంతఃకలహసంకలిత మొనర్చునట్టి ప్రత్యేకనియోజకవర్గ పద్ధతినే మొత్తము మీద గర్హించుచు అట్టి దేశోపద్రవమును నివారించుటకై తన ప్రాణము నర్పించుటకై ఆయన మనస్ఫూర్తిగా సన్నద్ధుడై యుండెను. కాని, తన దేశీయ సోదరులగు ప్రముఖులే కొందరు భిన్నాభిప్రాయులై యున్నారని గ్రహించెను. కనుక ఆయన కీక గత్యంతరములేక ఆత్మ సమర్పణము చేయవలసి వచ్చెను. ఆయన వ్రాసిన యుత్తరములలో వివరించియుంచిన రీతిగా నిమ్నజాతుల ప్రాతినిధ్య సమస్య మాత్రము మిగిలిన సంఘముల ప్రాతినిధ్య సమస్యల వలెగాక ప్రత్యేకమై విశిష్ట లక్షణములను కలిగియున్నది.

నా తండ్రితో మాట్లాడుటకు నా కవకాశము సంగబడి యుండిన యెడల, కేవలము రక్తసంబంధము వలన కలిగెడి ప్రేమానురాగములచే ప్రేరితుడనై ఆయన నిట్టియువను అట్టిదీక్ష వహించవలదని నా శక్తికొలది బ్రతిమాలి యుండెడివాడను కాని యొక ఉత్కృష్ట ధర్మమును సాధించుటకే ఆయన ప్రాణత్యాగము చేయుచున్నారను సంపూర్ణవిశ్వాసము నాకు కలదని నే నిపుడు నిరాటంకముగా వెల్లడించుచున్నాను. అట్టి త్యాగమును ఆయన చేసితీరవలయునని యే భగవంతుని సంకల్పమైన యెడల ఆయన సాధింపదలచిన ధర్మమును అట్టి యమోఘమగు త్యాగమున కర్హమైనదే యగును. వని భగవద్భాక్త విసర్గపూర్వదయమును గ్రహింపగలిగితి.

నిమ్నజాతులకు ప్రత్యేక నియోజకవర్గములను కల్పించుటవలన గాంధీజీ అస్పృశ్యులకు సేవకుడై వారి నుద్ధరింపవలెనని ప్రతిబంధకము లేర్పడునని గాంధీజీ సాధ్యముర్తి యనుకుని గ్రహించెను. అట్టి ప్రత్యేక నియోజకవర్గము లేర్పడిన యెడల హిందూసంఘము నస్పృశ్యుల కొనర్చిన యపచారముల కన్నింటికి సంపూర్ణ పరిహారమును వారికి కలుగజేయవలెనని రాగల స్వరాజ్య ప్రభుత్వమునందైనను హిందువులు పనుకుటకు వీలులేకుండ గాంధీజీకి అటంకము కల్పించబడుచున్నది. కాబట్టి హిందూ సంఘమునకును నిమ్నజాతులకును తిరిగి కలయొత్తు కొనుటకు వీలులేకుండ కష్టనష్టములను బ్రిటిషు ప్రభుత్వమువారు అనాలోచితముగా అజ్ఞానముచేనను చేయుచున్నందున బ్రిటిషువారియొక్క అట్టి యత్నములు సరికట్టుటకై ఆయన తన ప్రాణము నొడ్డుచున్నాడు.

కాని ఆయన మరణించుటకే కృతనిశ్చయుడైయున్నాడని యెవ్వరును తలచరాదు. ఆయన జీవించుట సాధ్యమైన సంగతి సమస్యయు లేక సానుకూల మయ్యెయెడల, ఆయన యొక్క జీవించ నిశ్చయించితినని స్పష్టముగా చెప్పెను. ఇంకను జీవించకలరు, మూర్గోనాల్డుగారు ఆయనయొక్క నిష్కపట్యానను పెద్దకాలమున కైనను గ్రహింపగలరు. గాంధీజీ ప్రస్తరముకొన్న పరతం నియమములనే అనుసరించి ఆయనకు జీవించుటకు సాధ్యమగు నావలు జీవింపగలరు.

ఆయన సంకల్పదీక్ష అస్పృశ్యతాదులకు పెను ప్రేమలవలె పరిణమించి సంఘులకు నాటు సంతోషముగా నున్నది. నిమ్నజాతులకు గల సాంఘిక ప్రతిబంధకముల నన్నిటిని తొలగించుటకై సర్వశ్రీ హిందువుల కిపుడు సంకల్పము కలిగినది. ఇట్టి భావముల కిపుడు ప్రత్యక్ష ప్రమాణములను యువకులు చూపవలసి యున్నారు. భారత దేశములో స్వపరిపాలన యేర్పడిన పిమ్మట నిమ్నజాతులకు గల బాధకముల నన్నింటిని ప్రభుత్వ శాసనము ద్వారా తొలగించెద ననియు, అట్టి స్వపరిపాలనము చేకూరక పూర్వము ఈ సమయములో కూడ కొంతకృషి సల్పవచ్చుననియు గాంధీజీ ఇంగ్లాండులోని పత్రికా సంపాదకులతో చెప్పి యుండెను.

గాంధీజీ జీవించియున్నను లేకున్నను అస్పృశ్యతమాత్రము తొలగి పోవలెను.

ఈ విషయావస్థ మన కర్తవ్యకము నిదియే. బ్రిటిషు గవర్నమెంటు వారియందు విశ్వాసము లేనట్టి వారికిదియే ప్రస్తుత కర్తవ్యము కాలోచితము, యుక్తము.

నే నన్నింటికిని సిద్ధము గానే యున్నాను. ఎట్టి కీడు మూడినను సరే కాని, అట్టి కీడు సంభవించినను అది మేలనియే నేను తలంచెదను. హిందూ సంఘముయొక్క ఐక్యతమాత్రమే గాక, అఖిలభారత జాతియొక్క ఐక్యతకూడ ఆయన జీవించుట వల్లనే సిద్ధింపగలదనియు నమ్ముచుటవల్ల కావలెనియు ధ్రువపడేయెడల, నా తండ్రిగారు తప్పక ప్రాణములను నిల్పుకొనెద రని నాకు నమ్మకము గలదు. గవర్నమెంటువారు ప్రచురించిన ప్రతినిధ్య ప్రణాళికలలో నొసంగబడిన హక్కు స్వాతంత్ర్యములకన్న ఎక్కువ స్వాతంత్ర్యములనే వారికొసంగి నిమ్నజాతి నాయకులతో సమాధానపడుట సాధ్యమై యున్నది. కాని గవర్నమెంటువారుమాత్రము తమ ధర్మసూత్రముల కట్టుబడి లేకుండ మరొకరీతిగా వ్యవహరించి యుండుట వారికి మలకసాధ్యమె యగుననియు అట్లు వారు వ్యవహరించియుండిన యెడల యీ విషయావస్థ రాకుండెడిదనియు మాత్రము నా మనస్సుకు బాధించుచునే యున్నది.

దక్షిణాఫ్రికాలో భారతీయుల సత్యాగ్రహము

రైట్ హాన్. వి. ఎస్ శ్రీనివాసశాస్త్రిగారికి సోరాబ్జీ రుస్తుంజీగారు పంపిన ప్రత్యుత్తరము

ట్రాన్సువాలు ఒన్యూరు చట్టము అమలులోనికి వచ్చినయెడల ట్రాన్సువాలులో విదేశీయులకు తెల్లజాతులవారు ప్రాసిరించెను ప్రదేశములలో భారతీయులు నివసించుటకు వారి కర్హత లేకుండ పోవును. ఇటుపైని భారతదేశ ప్రధానమంత్రిగారి హైదరాబాదు నైజాముగారివంటి సంస్థానాధిపతి గాగా జగద్విఖ్యాతులగు రవీంద్రనాథ టాగోరు, డాక్టరు రాధాకృష్ణ, సర్ జే. సి. బోసు, శ్రీనివాసశాస్త్రిగార్లవంటి ధీమంతులుగాని ట్రాన్సువాలుకు వచ్చునెడల వారు యిచట తెల్లజాతుల విదేశీయులు నివసించు ప్రదేశములలో నివసించుటకు అనర్హులగుదురు. గాన భారతీయులకు ప్రత్యేకస్థానము నేర్పరచుటకు మేము సమ్మతింపజాలము అని సోరబ్జి రుస్తుంజీగారు శ్రీనివాసశాస్త్రిగారికి వ్రాసిరి. ఒన్యూరు చట్టమువల్ల అసమ్మతిని తెలుపుటకు దక్షిణాఫ్రికాలోని భారతీయులకు సత్యాగ్రహము నవలంబించుటకు నిశ్చయించిరను తంతివార్తను గూర్చి శ్రీనివాసశాస్త్రిగారు తన అసమ్మతిని తెలుపుచు వారికి వ్రాసినందున దానికిది ప్రత్యుత్తరమని తెలియుచున్నది.

ఊరేగింపు జరిపినందులకు ౫ గురికి కఠిన శిక్ష

౧౧ గురు పిల్లవాండ్రను కోర్టులేచువరకు నిల్పియుంచుట

క్లైవువీధియందు ఊరేగింపు జరిపి నందులకు నతేంద్రకి అనువానికి మరిముగ్గురికి చీఫు ప్రెసిడెన్సీ మెజిస్ట్రేటు మూడుమాసముల కఠినశిక్షను విధించిరి. ౧౧ పిల్లవాండ్రను కోర్టు అయిపోవువరకు సెలవివ్వలేదు.

కృత్రిమపుచావు చావనిమ్ము

డాక్టరు అంబేద్కరు ప్రత్యుత్తరము

నిమ్నజాతుల విషయమై బ్రిటిషు ప్రభుత్వము వారు తమ నిర్ణయమును మార్చుకొనినచో మరణించువరకు ఆహారమును త్యజించుటకు మహాత్ముడు గావించిన సంకల్పమును గురించి అసోసియేటెడ్ ప్రెస్సు ప్రతినిధి డాక్టరు అంబేద్కరుగారిని ప్రశ్నింప వారీక్రింది విధముగ చెప్పిరి:—

ఇట్టి రాజకీయపు ఎత్తులను నేను లక్ష్యము చేయజాలను. ప్రాణము పోవునంతవరకు ఆహారము తిననని గాంధిగారు గావించిన బెదరింపు కేవలము ఒక రాజకీయపు ఎత్తు కాని నిజముగ దర్శనమ్మతిమగు విషయముకాదు. గాంధిగారు తమ సంకల్పమును కొనసాగించినచో వారు సహజమగు చావును పొందక తన చావును తానే తెచ్చుకొన వారగుదురు. ప్రతిపక్షుల సదుద్దేశములను గౌరవించుచు భేదాభిప్రాయములను సమన్వయము చేయుటకు సర్వ ప్రతి పక్షులతో రాయబారములు జరుపుట న్యాయముకాని ఇట్టి ఎత్తులు నా కెంతమాత్రము రుచింపవు. నా నిర్ణయమును నేను మార్చుకొన జాలను. హిందూ సంఘము కొఱకు గాంధిగారు తన ప్రాణమును ధారపోయ సంకల్పించుకొనినచో నిమ్నజాతులవారు తమ న్యాయ హక్కులను సంరక్షించుకొనుటకు తమ ప్రాణములను ధారపోయవలసిన అవసర మేర్పడును.

అసోసియేటెడ్ ప్రెస్సు ప్రతినిధి యం. సి. రాజాగారి అభిప్రాయములను తెలిపి ప్రత్యేక నియోజకవర్గము లుండవలయునను కోరికను వదలి కొన్ని స్థానములను నిమ్నజాతులవారికి ప్రత్యేకించి సమిష్టి నియోజకవర్గము లుండవలయునను ఏర్పాటును డాక్టరు అంబేద్కరుగారు అంగీకరించిన చిక్కు తొలగిపోవునని సూచించెను.

"నేను ఈ సూచనను అంగీకరింపజాలను." అని డాక్టరుగారు ఖండితముగ చెప్పిరి.

దేవాలయసత్యాగ్రహము

కేలప్పనుగారి ప్రకటన

శ్రీ. కేలప్పనుగారు, గురువయ్యూరు దేవాలయ సత్యాగ్రహనాయకులు, ఇట్లు ప్రకటించుచున్నారు. తాను, తనసహాయకులు కొందరును దేవాలయ ద్వారము వద్ద 20 వ తేదీనుండి ఉపవాసము చేయుచుందుమనియు, దేవాలయ ద్వారములు అస్పృశ్యులకుగూడ తెరువబడువఱకు అట్లు నిరాహారదీక్ష బూనెదమనియు చెప్పిరి. కేరళ రాష్ట్రములోని దేవాలయములోనికి అస్పృశ్యులను రానిచ్చి, గాంధిగారి ప్రతిజ్ఞను మాన్పించ వలెనని కోరిరి.

బ్రిటిషు దేశపు పత్రికల అభిప్రాయములు

లండను టైమ్సుపత్రిక

"ఈ సమస్యను భారతీయులే పరిష్కరింప వలెను గాని దొరతనమువారు పరిష్కరింపజాలరు. దొరతనమువారి పరిష్కారము న్యాయమైనది. గాన ప్రకారముగు విభేదకింపుడు భయపడి వారు దానిని మార్చజాలరు. హిందు జాతుల పట్ల తమకుగల బాధ్యతను తమ సిద్ధాంతమును వారు వదలుకొనజాలరు. బ్రిటిషు దేశీయులందరును దొరతనమువారికి తోడ్పడెదరు."

డెయిలీ హెరాల్డు పత్రిక

పాశ్చాత్యులు గాంధిగారి భావములను సరిగా గ్రహింపజాలరు. ఇంగ్లాండు యిండియా దేశములవారు స్నేహభావమును కలిగియుండుటకు పెక్కు శతాబ్దముల నుండియును భావములలోగల యీ విభేదము దారుణముగు గొప్ప విరోధముగా నున్నది. జాతీయ స్వాతంత్ర్యముకొరకు నేను నిరశనదీక్షను బూనెదనని గాంధిగారు తెలిపియుండినచో మనము గ్రహింప గలుగునుము. ఏలననగా అది గొప్ప విషయమై దానికొరకు గాక అత్యల్ప విషయముగా తోచుచున్న అస్పృశ్యుల ప్రత్యేక నియోజక వర్గములకొరకు గాంధిగారిట్టి ... నుబూనదలచుటచే వానిని మనము గ్రహింపజాలక ... చున్నాము. ఇది మతమునకును నీతికిని సంబంధించిన విషయము అని గాంధిగారు నమ్ముచున్నారు.

ఇంతటి ముఖ్యవిషయమును దొరతనమువారు ఆరునెలలనుండి దాచియుంచిరి. గాంధిగారు చెరసాలలో నుండగానే వ్యాపించినను విడుదల చేయబడినపిమ్మట వ్యాపించినను గూడ గాంధిగారి మరణము యిండియాకును బ్రిటనునకునుగూడ గొప్ప విపత్తుయగును. ఇపుడు వ్యవధిచాల తక్కువగానేయుండినను యీ కొద్ది రోజులలోనే యీయుపద్రవమును తప్పించుటకు అవకాశము కలదు. గాంధిగారి ప్రతిజ్ఞను నెరవేర్పవలెనని గాంధిగారిపైనను దొరతనమువారి పైననుగూడ నేర్పడునట్టి బాధ్యత మిక్కిలి అధికముగానే యుండును.

మోర్నింగు పోస్టు

"భారతదేశమున హిందూసంఘము సాంఘికముగను రాజకీయముగనుగూడ చాల ముఖ్యమైనదిగా నున్నది. గాంధిగారు లేవదీసిన సమస్యను విగ్గయించుటలో వారు పొరబడిరని కొందరు తలపవచ్చును గాని యిందువలన గాంధిగారు హిందూసంఘముతో నేకీభవించిన వారగుచున్నారు. ఈవిషయమును గాంధిగారు గుర్తించకపోలేదు. గాంధిగారికి అస్పృశ్యులపట్ల అత్యధికమగు సద్భావముండిన నుండవచ్చును గాని హిందూ సంఘమునందును కాంగ్రెసులోనుగూడ ప్రజాసత్తాక మేమియును కనబడుటలేదు. పరస్పర విరుద్ధములగు సమానస్వత్వములకును చాల వ్యత్యాసము కలదు. ఇవి రెండును పరస్పర విరుద్ధములుగానె యిండియాలో ఎన్నికల విషయమున నిన్నిపట్టుదల కేర్పడినవి. గాంధిగారి దీక్ష సిచ్ఛినమ్మకముతో మాడినది గాన దీనినుండి ఆయనను కాపాడుటకు కోట్లకొలది దీనులగు అస్పృశ్యులకు అన్యాయము చేయవలసి వచ్చును గావున కాముటుల చేయజాలము దొరతనమువారు తెలిపెదరు."

—

గాంధిమహాత్మునకు క్రొత్త పళ్లనుకట్టుట

డాక్టరు దలాలుగారు పళ్లను పంపుట

గాంధిగారికి పళ్ళజబ్బుకలదు. ఐదువారాల యున డాక్టరు జనరలు లెఫ్టినెంటు కల్నలు డోయిలుగారు తరుచుగా గాంధిగారితో మాట్లాడు చుండుటచేత గాన మాటల సంబంధమున తన పళ్లజబ్బునుగూర్చి గాంధిగారు యిన్స్పెక్టరు జనరలుతో చెప్పిరి. ఆయన వెంటనే దంతవైద్యుని పిలిపించెను. పూనాలో దంతవైద్యుడగు డాక్టరు జె. సి. దలాలుగారు కొలతలనుతీసికట్టు డుపళ్ళవరుసలు నిన్నటిని పూర్తిగా పంపిరి. కొన్ని వారములనుండి దంతవైద్యుడు మహాత్మునకు చికిత్స చేయుచుండెను. క్రొత్తపళ్లు పూర్తిగా అమర్చబడెను." అని యీ వినింగు న్యూసుపత్రిక వ్రాసినది.

—

ప్రపంచమునందిపుడు గాంధిగారే పురుషోత్తముడు

"ఇపుడు ప్రపంచమున జీవించియున్నవారిలో గాంధిగారే పురుషోత్తముడు. భారతదేశముని ప్రధాననాయకుడుగాన గాంధిగారిని భారతమాత గోల్పోవజాలదు. మన మందరము గాంధిగారి కోరికను ప్రకారము పనిచేయవలెను. దొరతనమువారు సాంఘిక పరిష్కారమును సవరించునట్లు చేసి గాంధిగారి ప్రాణములను కాపాడవలెను" అని భిక్షు ఉత్తమాగారు నుడివిరి. ఉత్తమా గారిపుడు కలకత్తాలో ప్రవాసిగాను న్నారు.

—

బెంగాలీ విద్యార్థి ముఖర్జీగారు గూడ ౨౦ తేదినుండి నిరశన వ్రతమును బూనదలచుట

గాంధిగారు నిరశనవ్రతమును బూని ప్రాణములనువదలదలచినను వారు లండనులోని భారత జాతీయవాదులకు తెలియుటచేత వారిలో భావోద్రేకము మిక్కిలి హెచ్చెను.

లండను విశ్వవిద్యాలయమునందు చదువుచున్న ముఖర్జీయను బెంగాలీ బ్రాహ్మణ విద్యార్థిగూడ యీ నెల ౨౦ వ తేదీనుండి నిరశన వ్రతమును బూనదలచెను.

—

ఆంగ్లమిత్రుల సమావేశము

మహాత్ముని నిరశన వ్రత వార్తవలన యిచటి ఆంగ్లమిత్రులలో గూడ చాల సంక్షోభము కలిగినది. ఇంతటి దారుణ విషయమును యిన్ని నెలలవరకును దొరతనమువారు దాచియుంచినందులకు వారందరును చాల కుపితులై యున్నారు.

లండనులోని సమాధాన వర్గమువారును క్రైస్తవమత సంఘములవారును మధ్యాహ్నము సమావేశమయ్యెదరు.

—

వి. జే. పటేలుగారి తంతి

"మీరు నిరశనదీక్షను బూనుటను గూర్చి మగల చింతించుచున్నాను" అని వి. జే. పటేలుగారు లండనునుండి గాంధిమహాత్మునకు తంతివార్త నంపిరి.

"గాంధిమహాత్ముడు రాజకీయములనుండి విరమింపదలచినెడల కోట్లకొలది ప్రజలకు గలుగగల నష్టముకంటె గాంధిగారు ప్రాణపరిత్యాగమును చేయుటవలననే అత్యధికమగు నష్టముకలుగ గలదు. కోట్లకొలది ప్రజలు గాంధిమహాత్ముని యందే తమ ఆశలనన్నిటిని నిలుపుకొని యున్నారు." అని పటేలుగారు నుడివిరి.

—

వి. జె. పటేలుగారు అమెరికాకు వెళ్లుట

ఇప్పుడు పటేలుగారు అమెరికాకు వెళ్లుట చాల ముఖ్యమైయున్నది. ౨౫ వ తేదీ ఆదివారమునాడు పటేలుగారు లండనునుండి బయలుదేరి ౩౦ వ తేదీకి అమెరికా చేరెదరు. ౩౧ వ తేదీని అచట నుపన్యసించెదరు. ఆయుపన్యాసము రేడియోద్వారా బ్రాడుకాస్టు చేయబడును. గాంధిగారిట్టుల దీక్షబూనుట వలన ఈ ప్రయాణమును నిలుపు చేయవలెనా అని పటేలుగారు మిత్రులతో నాలోచించిరి గాని ప్రయాణమును నిలుపగూడదనియే మిత్రులందరును నిశ్చయించిరి.

—

కమలా నెహ్రూగారికి అకస్మికముగా జబ్బుచేయుట

డాక్టరు చోయితరాముగారు మూర్ఛిల్లుట

క్రొత్త ఖద్దరు షాపు ప్రారంభోత్సవ సభకుపండిత జవహరలాలు నెహ్రూగారి భార్యయగు శ్రీమతి కమలా నెహ్రూగారు అధ్యక్షత వహింపవలసి యుండెను. కాని గాంధిమహాత్ముడు ప్రాయోపవేశ దీక్షను బూనదలచె ననువార్త వినగానే శ్రీమతి కమలా నెహ్రూగారికి అకస్మికముగా జబ్బు చేసినది. అందువలన ఆమె ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహింపజాలక పోయిరి.

ప్రారంభోత్సవ సభలో డాక్టరు చోయితరాము (కరాచి) గారు గాంధిగారి దీక్షనుగూర్చి మాట్లాడుచు దుఃఖమునాపుకొనజాలక తటాలున మూర్ఛిల్లిరి. సభ్యులందరును గూడ శోకసంతప్తులైరి. కొంతసేపటివరకును డాక్టరుచోయితరాంగారు మనఃస్థైర్యమును చిక్కబట్టజాలక పోయిరి.

—

"సంస్థానపు కష్టములు తొలగవలెను"

బెంగుళూరులో సంస్థానప్రజల బహిరంగసభ

డేవిడ్సన్ కమిటీ సూచనలను ఖండించుటకై మైసూరు సంస్థానపు ప్రజల బహిరంగసభ సాయంత్రము లాల్‌బాగులో జరిగెను. సంస్థానపు వివిధ ప్రదేశములనుండి వచ్చియుండిరి. రాజసభాభూషణ జె. ఎ. ఆర్. కె. పి. పుట్టన్న శెట్టిగారు అధ్యక్షతను వహించియుండిరి. లాల్‌బాగ్ ఆవరణ మంతయు ప్రజలచే క్రిక్కిరిసి యుండెను. సరిగా ౪ గంటలకు సభ ప్రారంభింపబడెను. శ్రీ పుట్టన్న శెట్టిగారు తమ అధ్యక్షోపన్యాసమును సుమారు ౧ గంటకాలము చదివిరి. తరువాత తీర్మానములు ప్రతిపాదింపబడెను. నిర్ణయములపై శ్రీయుతులు, ఎం. వెంకటకృష్ణయ్య, కె. ఆర్. శ్రీనివాసయ్యంగారు, కె. టి. భాష్యం, ఎచ్. ఆర్. ఎస్. రాఘవన్, ఎస్. ఎస్. ఎం. గజ్జల, ఎ. వెంకటప్ప, రాజకార్య ప్రసక్త, ఎం. శ్యామరావు, బి. గరుడాచార్, కె. చంగల్వరాయశెట్టి, మహమ్మద్ హుసేన్, నవాబ్ కరీం, సంపిగె వెంకటసుబ్బయ్యగారు, మున్నగు నాయకులు, సంస్థానము చెల్లించుచున్న కప్పములు వెంటనే తొలగి, రాష్ట్రీయ సామ్రాజ్య ప్రభుత్వమేర్పడునని సూచించిరి. ఇతర సంస్థానములకంటె మైసూరుచెల్లించుచున్న కప్పములు చాలఅధికమనియు, అందుచే ఇట్టిఆర్థిక భారము వెంటనె తొలగి సంస్థానములో శాంతినెలకొనుట అగత్యమనిరి. కేవిడ్సను సవేదిక మైసూరు కప్పము, అధిక మేరకు సంతోషము సూచింపలేదు. గనుక సంపూర్ణ ఐక్యముతో, కప్పముల భారమునుండి, తప్పించుకో వలసినదని నుడివిరి. ఘోషితోషను పక్షములవారు, తమ అభిప్రాయములను సూచించుచు, కప్పములు తొలగుటవలన లాభము లేదనిరి. దీనితో రాష్ట్ర సామ్రాజ్య ప్రభుత్వ మేర్పడునని చెప్పిరి.

చివరకు నిర్ణయము లామోదింపబడెను. సభముగిసెను.

—

గాంధీమహాత్ముని విడుదల

ఇండియా మంత్రియును ఇండియా దొరతనమువారును చేసిన ప్రకటనలు

"సాంఘిక సమస్యను గూర్చి దొరతనమువారు చేసిన ప్రకటనపట్ల అసమ్మతిని తెలుపుటకు ఈ నెల ౨౦ వ తేదీనుండి నిరాహారదీక్షను బూని ప్రాణములను వదలుటకు గాంధీగారు నిశ్చయించిరి గాన గాంధిగారిని ఎరవాడ చెరసాలనుండి విడుదల చేసెదరు. తన్ను నిర్బంధము నందుంచినంతవరకు గాంధిగారీ దీక్షను పూనుటలేదు. శాసనోల్లంఘనము నడిపించేయుటకు దొరతనము వారికలంబించిన పద్ధతులపట్ల అసమ్మతిని తెలుపుటకొరకు గూడ గాంధిగారీదీక్షను పూనుటలేదు. తన్ను విడుదలచేయవలెననెడు కోరికతోనైనను యీ దీక్షను పూనుటలేదు" అని గాంధిగారు ప్రధానమంత్రికి వ్రాసిన లేఖవలన స్పష్టమగుచున్నది. గాంధిగారు నిరశనవ్రతమును ఆరంభించగానే ఆయనను చెరసాలనుండి అనుకూలమగు చోటికి పంపవలెనని దొరతనమువారు నిశ్చయించిరి. ఆయన పనులును విడిచిపోగూడదను ఉత్తరువు మాత్రమే అచట నుండ కంగజేయుట్లు ప్రస్తుతమునిశ్చయింపబడెను. అంతకంటె హెచ్చు నిరోధములను విధింపవలసిన అవసరము కలుగకుండునని దొరతనమువారు తలంచుచున్నారు. గాంధిగారికిట్టి స్వాతంత్ర్యము నిచ్చినపిమ్మట గాంధిగారు మరల శాసనోల్లంఘనమును వృద్ధినొందించుటకుగాని లేక దొరతనమునకు ప్రతికూలమగు మరియొక ఉద్యమమును సాగించుటకుగాని యీ షరతులను భంగపరుచుటకును ప్రయత్నించు నెడల తగిన యేర్పాటుల నపుడు దొరతనమువారు మరల చేయవలసి యుండును, అని ఇండియా మంత్రికార్యాలయమువారు ప్రకటించిరి.

—

పండిత మాలవ్యాగారి ప్రకటన

అఖిలనాయకుల సభను జరుపుటకును ఢిల్లీకంటె బొంబాయియే అనుకూలమగు స్థలమని చాలమంది నాయకులు మాలవ్యాగారికి తెలియజేయుటచే యీనెల ౧౯ వ తేదీని బొంబాయిలో బిర్లాహౌసులో సభను జరుపునట్లు మాలవ్యాగారు నిశ్చయించిరి.

"అందరును ముఖ్యముగా బొంబాయికి రావలెను. వారు రాగానే బిర్లాహౌసులో నుండు నాకు సమాచారమును తెలియజేయ గోరెదను."

—

యాకూబు హుసేన్‌గారు

,,గాంధిమహాత్ముని భగవంతుడు రక్షించి ఆశీర్వదించు గాక. ప్రభుత్వమువలన ఆశాభంగము చెందియుండిన ప్రజలు మహాత్ముడే క్రొత్త పంథా చూపునని ఆశించియుండిరి. అట్లే జరిగినది. వారి యీనిశ్చయము గౌరవప్రదమైనది. భారతజాతిని వేఱువేఱుసంఘములుగా చీలికచేయు సమయమున గాంధిగారు తమప్రాణముల సమర్పింపవలయుట తగియున్నది. భారతజాతి శాశ్వతముగా చీలికచేయుటను కనుటకంటె గాంధిగారు జీవము బాయుటవలన వారిని చంపుకొన్న పాపము చేసియుండకుండ జాగ్రత్తపడుట తగును. భారతజాతికి ఆత్మహత్య గల్గింపనున్న మూర్ఖులకు తమ తప్పు తెలియవలయును. దీనికి గాంధిగారు బ్రతికియుండవలెనో, నచ్చిసాధింపగలరు. కొంత ఆటంకపడుట తప్పదుగాక, అని ఆశించుచు ఆశపెట్టుకొనియున్నాము. నిమ్నజాతులవారు అగ్రజాతులకన్న తాము ఉదారులమని వెల్లడించునటుల ప్రత్యేక నియోజకవర్గముల వదలుకొందురుగాక! గాంధిగారిని రక్షించుటకిదియే మార్గము. వీరిని నిమ్నజాతులను అనుసరించి ప్రత్యేక హక్కులను వదలుకొనుటలో ముందంజ వేసెదరుగాక. ముసల్మానులును గాంధిగారి యీ దీక్షను గౌరవముతో జూచెదరుగాక. దాని నపహసించుట కవకాశము లేకుండ ముసల్మానులలోనే ఇతరులకు తోషము కల్గించినవారగుదురు. పదియేండ్లక్రిందట కే గవా ఖిలాఫతు ఉద్యమమునకు ఏకైకముఖ్య నాయకునిగా ముసల్మానులు నియమించియుండిరి.” అని యాకూబ్ హుసేన్‌గారు వ్రాయుచున్నారు.

ప్రకాశంగారు

టంగుటూరి ప్రకాశంపంతులుగారు గాంధిగారి ఉపవాసముల గూర్చి యిట్లు వ్రాయుచున్నారు.

,,గాంధిగారికిని భారత సెక్రెటరీగార్లకును జరిగిన ఉత్తర ప్రత్యుత్తరముల వలనను, గాంధిగారి ప్రాయోపవేశ నిశ్చయమువలనను భారతజాతీయోద్యమమున మరొక ఘట్టము ప్రారంభమైనది. మూడేండ్లుగా ఈదేశీయులు స్వాతంత్ర్యముకొఱకు పడిన కష్టము ప్రభుత్వ హృదయమును మార్చ లేకపోయెను, దారిద్ర్యము వలనను, ప్రభుత్వధ్వంసము వలన శాసనము విదేశమున తిరిగి తేజముద్భవమైనది. మహాత్ముని దీక్ష అద్భుత మహిమ. నిమ్నజాతుల ప్రాతినిధ్యము వారిని విడదీసెను, అందువలననే గాంధిగారిట్లు నిశ్చయించవలసివచ్చెను. ఈదేశీయులు గాంధిగారి చర్యలను హేతువాదమరయలేరు. ప్రభుత్వమెఱుగవలెను, వారి ప్రాయోపవేశ మెవరును జయింపలేరు. ఎంతమంది వారి ననుసరింతురో దేవతలు చూచెదరుగాక, గాంధిగారిచే బుజాలుమోపిచిన దైనను దేశములో నిమ్నజాతులుగాని లేనివారలుగాని అవిభక్తమై ప్రత్యేకనియోజకవర్గములు వదలుకొందురుగాక. కొందరు జాతులలోనే యీవిషయమై సమాధానము పడిరి. బ్రిటిషు ప్రభుత్వము దాని నంగీకరించునుగాక.”

నాయుడు కులసమావేశము

మాలవ్యాగారి ఆహ్వానము

నిమ్నజాతుల విషయమును పరిష్కరించుటకొఱకు సెప్టెంబరు ౧౯ వ తేదిని ఢిల్లీలో నాయకుల సమావేశమును జరుపుటకు పండిత మదనమోహన మాలవ్యాగారు నిశ్చయించినారు. ఈవిషయమై హిందువులు సమాధానపడలేకపోవుటచే క్రొత్త కళంకము జాతీయోద్యమమున సంభవించును.

బాబు రాజేంద్రప్రసాదుగారి అభిప్రాయము

బీహారు నాయకుడు బాబు రాజేంద్రప్రసాదుగారు విషయము పెద్దదనియు తేడా స్వల్పమనియు, అందరును వేగిరపడి విషయమును తొలగింపవలెననియు తెలుపుచున్నారు. అగ్రజాతుల హిందువులు నిమ్నజాతులను ఆదరించి, బావులు దేవాలయములు పాఠశాలలు అస్పృశ్యులకుగూడ ఉపయోగపడునట్లు చేయవలెనని విజ్ఞాపించుచున్నారు.

డాక్టరు టాగూరు

,, గాంధిగారు నిశ్చయించిన విషయముగూర్చి నేను విమర్శింపబూనుట నిష్ఫలమును అసంభవమును అయియున్నది.” అని రవీంద్రనాథ టాగూరుగారు అసోసియేటెడ్ ప్రెస్సువారికి తెలిపినారు.

గాంధీమహాత్ముని లేఖ

డాక్టరు సురేశచంద్ర బానర్జీగారికి వ్రాయబడెను

యెఱ్ఱవాడ జెయిలునుండి గాంధిమహాత్ముడు యీ క్రింది యుత్తరమును డాక్టరు సురేశచంద్రబానర్జీగారికి వ్రాసిరి. బానర్జీగారు అభయ ఆశ్రమమునకు చెందినవారు. ఇప్పుడు క్షయవ్యాధికి చికిత్స బొందుచున్నారు

ప్రియమైన సురేశా, నీ రెండవ యుత్తరము నాకు చేరినది సంతోషమైనది. నీకొరకు ఫలించుగాక. నీయొక్క ప్రయత్నములు ఫలింపదగినవేయగును. మీకు స్వస్థత కలుగుచున్న సంగతి అప్పుడప్పుడు వ్రాయగోరెదను. మాలవ్యాజీవలెనే నేనుగూడ నిన్ను దర్శించి నన్నుశిక్షించవలెనని కుతూహలపడితిని. నీవు పాయము చేయుచున్న డాక్టరు నీయొక్క మూలకారణమును గ్రహింపగల్గినా పైకి మంచి ఆరోగ్యముగా కన్పించుచుండిన నీకు యీప్రమాదకరమైన వ్యాధియెక్కడ్రకిమి యెట్లు సంక్రమించును ఈ భౌతికమునకు తరచుగా సంభవించెడి వ్యాధులలో శరీరమునకు చిక్కిందికి వైద్యశాస్త్రము మూలకారణములను ఇంకను కనిపెట్టవలెనున్నదా! సదా నాయందు ప్రేమ నిలుపుడుకలను.— బాపూజీ

మహాత్ముని ప్రాణములను కాపాడుడు

యం. సి. రాజాగారు నిమ్నజాతుల నాయకులకు పంపిన తంతివార్త

భారతదేశమునందలి నిమ్నజాతుల నాయకులందరకు రావుబహాదరు యం. సి. రాజాగారీక్రింది తంతివార్త పంపిరి:

గాంధిగారి ప్రాణమును సంరక్షించుట అత్యవసరము. ఈసమయమున సమష్టినియోజకవర్గములద్వారా నిమ్నజాతులవారికి తృప్తికరమగు ప్రాతినిధ్యము కలుగునట్లు చేసికొనవచ్చును. ఈసమయమున అందరము కలసి ఏకగ్రీవముగ కోరికను తెలుపుట అవసరము. నిమ్నజాతులపట్ల జరుగుచున్న అన్యాయమును ఎత్తిచూపి హిందువులలో అగ్రజాతుల హృదయమును మార్చినది. గాంధిగారు నవ సంఘమును ఉద్ధరించుటకై ప్రారంభింపబడిన ఉద్యమమునకు గాంధిగారు జీవము పోసిరి. ఈవిధమున నవ సంఘమునకు ఎన్నిరో విధముల సహాయ మొనర్చినవారు మరణింపకుండునట్లు చేయుట మనబాధ్యతయై యున్నది. ఇట్టి విషాద పర్యవసానమునకు బాధ్యత ఎంతమాత్రము మనపై నుండరాదు.

ఇంగ్లండులోనే రౌండుటేబిలుసభను జరుపవలెను

ఆచార్యప్రఫుల్ల చంద్రరాయిగారిసూచన

,,బ్రిటిషువారి ప్రస్తుతము కాంగ్రెసువారి గౌరవమునకును గూడ భంగము కలుగగూడదు. రౌండుటేబిలు సభను యిండియాలోనే జరుపవలెను. చెరసాలలలోనున్న నాయకుల నందరిని వదలవలెను. అస్పృశ్యుల నాయకుల నందరిని వదలవలెను. అస్పృశ్యుల నాయకులను గూడ ఆహ్వానింపవలెను నిష్కపటముగా నందరును చర్చసలుపవలెను. అప్పుడు సమాధానము కుదురునని నమ్మకము నాకు కలదు పండిత మాలవ్యాగారిదవరకే ప్రయత్నమును ప్రారంభించిరి అది నెరవేరగలదనియే నేను నమ్మెదను ” అని ఆచార్యరేగారు నుడివిరి.

"సుభాసు చేసుగుప్తలను విడువవలెను

కలకత్తా పురజనుల సభ

రామానందు చటర్జీగారి అధ్యక్షతను ఆల్బర్టు హాలునందు బహిరంగసభ జరిగెను. సుభాసు సేనుగుప్తాగార్ల ఆరోగ్యము చక్కగ లేనందున వారిని తక్షణమే విడుదలచేయవలెనని ఈ సభవారు కోరుచున్నారు.

గాంధిదినపు ఊరేగింపు

ఢిల్లీలో స్త్రీల అరెస్టులు

గాంధి డే ఊరేగింపునందు పాల్గొనినారని ౬ గురు స్త్రీలకు ౫ సంక్రమాల కఠినశిక్ష విధించిరి. మౌలానా సఫదర్ అహమ్మద్‌గారు ఢిల్లీనగరలో ప్రభుత్వ ఆజ్ఞను ఉల్లంఘించినందులకు ౯ మాసముల కఠినశిక్ష విధించెను. మరి కొందరు వాలంటీర్లకు వేరువేరు శిక్ష లనుభవించిరి.

విదేశవస్త్ర దహనము

బొంబాయి అరెస్టులు

విదేశవస్త్ర దహనము చేయ ప్రయత్నించినందుకు ౧౭ గురు కాంగ్రెసువారిని అరెస్టు చేసిరి. వీరిలో ఒకరు ,,కిరా వార్త డిక్టేటరని తెలియుచున్నది. ఈ సందర్భములో పోలీసువారు ఒక ఇల్లును సోదాచేసి, రెడ్ షర్టులను, విదేశవస్త్రములను రు ౫౦ డబ్బును తీసికొనిపోయిరి. ప్రిన్సెసు వీధిదగ్గర విదేశవస్త్ర దహనము చేయుటకు ప్రయత్నించినందులకు ౭ మందిని అరెస్టుచేసిరి

విదేశవస్త్ర దహన ప్రయత్నము

౧౬ గురు అరెస్టగుట

విదేశవస్త్రమును దహనముచేయ ప్రయత్నించిన ౧౬ గురు అరెస్టయిరి.

కాంగ్రెసువారి కార్యక్రమము ముందే తెలిసికొని పోలీసువారు కాంగ్రెసువారు వచ్చెడి స్థలముదగ్గర కాపలాయుండిరి. ౭ గంటలయిన పిమ్మట డిక్టేటరు ఒక వలంటీరును వచ్చిరి. నిప్పుముట్టింపకపూర్వమే పోలీసువారు వారిని అరెస్టుచేసిరి. వలంటీర్లముసుగులను పాదరక్షలు పొందలయిన వాటిని రు ౧౦ లను కూడ తీసికొనిరి.

గాంధీని అనుసరించుట

సేనాపతి బాపటుగారి నిర్ణయము

రత్నగిరి జెయిలులో శిక్ష ననుభవించుచున్న సేనాపతి బాపటుగారు గాంధిగారి ఉపవాసదీక్షనుగూర్చి వినగనే, సెప్టెంబరు ౨౦ వ తేదీనుండి తానుగూడ ఉపవాసము చేయుటకు నిశ్చయించినట్లు తెలియుచున్నది.

శ్రీ భూరి ప్రజల నివేదనము

భువనగిరి మున్వం[illegible]గారి
ప్రారాసరుబరాహి పెట్టిపనులు (౭ వారములు)
(యాత్రికుడు)

జీడికల్లు

జీడికల్లు ఆలేరు స్టేషనుకు ౪ కోసులదూరమున్నది. మంచిరోడ్డు మోటారు పొయ్యేదు గలదు. యాత్రికులను పెద్ద పెద్ద ధర్మశాలలు రెండు గలవు ఇంక సత్రాలు[illegible] ఉన్నవి. ఇక్కడికి జన్గాముతాల్లూకా ౪ కోసులున్నది. మరి ము[illegible] పోలీసుఠాణాలు సమీపమున్నవి. ఈ గ్రామం జన్గాం, భువనగిరి తాలూకాల సరిహద్దుపై ౪ పోలీసుఠాణాలమధ్యన వున్నది, [illegible] తాలీమా[illegible] [illegible] వచ్చి పోతూవుంటారు.

[illegible]

[illegible] అనుర్ధానునాడు ఈగ్రామం [illegible] ఆరాసర [illegible] సా॥ గారు జనాన మరియు [illegible] మెహరబానగరు [illegible] యుండిరి. మున్సన దినములు నగరమ భువనగిరిలోయుండిరి. [illegible] ఇక్కడ [illegible] (౭) వారములుండినవి. మంచి సేద్యము[illegible] కాలములో [illegible] రైతులకు [illegible] బాధ [illegible] గలిగినదని [illegible].

ఉద్దేశము

జీడికంటికి [illegible] ౨ కోసులున్నది. ఈ గ్రామములో [illegible] గారి పేరట సుమారు వేయిరూ॥ పట్టాఉన్నది. [illegible] బెట్టుకొన్నారు. [illegible] రైతుల యొద్దుల [illegible] పెట్టించుటకు [illegible] ఇంక రైతులయొద్దనుండి [illegible] నిత్య [illegible] పెట్టిన [illegible] కేవలము వ్యవసాయమే ఆధారము గల [illegible] [illegible] గారి పేరుమీద కొంతజమీను ఉన్నది.

కోళ్లు గొఱ్ఱెలుస్వాహా!

ఇక్కడి వర్తకులవద్ద [illegible] రూ॥ వస్తువులకొని ౩౦ రూ॥ యొగ బెట్టినారు. [illegible] రూ॥ పాలు పెరుగ వగైరా [illegible] రూ॥ కోళ్లు గుడ్లు గ్రామోద్యోగులనుకున్న [illegible] (పశ్చిమ)లనుండివచ్చిన [illegible] గొఱ్ఱెలు [illegible] కోళ్లు [illegible] గుడ్లు ఉచితము. కావున నటేలు పట్వారీలకు పొనులను తీరని పోవు లు జరుగుచున్నవి.

వెట్టిచాకిరీ జాబితా

అదిహేంపవులు ఈ దిగువ[illegible] పనులుచేసిరి
[illegible]

మూడుగానుల దొంగకి ముప్పందుము బాడుగ!

అదిహేంనువులు. స్త్రీలు వాలురు (౧౨౦) గలవు [illegible] ౩ ఎకరములకెరి [illegible] [illegible]

వచ్చి పోవువారు

[illegible]

జాబులు

మహారాష్ట్ర కేంద్రసంఘ కార్యదర్శులకు [illegible] హనుమంతరావు [illegible] ప్రతాపరెడ్డి గార్ల దివ్యసముఖములకు:—

గోలిచెప్పలి [illegible] సంఘ కార్యదర్శి [illegible] నివేదనము లు:—

అయ్యా! తాము ఎల్లప్పుడు ప్రజాహిత కార్యములందు [illegible]

బ్రిటీషు ఇండియాలో ఇదివరకే [illegible] శాసన గ్రంథములు తెనుగున అనువదింపబడి [illegible] [illegible] అను కృతజ్ఞతతో [illegible].

నైజాంరాష్ట్ర రైల్వే ప్రయాణీకుల సంఘము

[illegible]

మన నైజాంస్టేటురైల్వే ప్రయాణీకులు [illegible] కష్టములు పడుచూయు రైల్వే [illegible] ప్రయాణీకులయొక్క [illegible] [illegible]

సంకర [illegible] రావు
[illegible]
ఆంధ్రదేశ రైల్వే ప్రయాణీకుల సంఘం
[illegible]

గోలకొండ పత్రికా సంపాదకులకు

ఈ కేంద్రసంఘ [illegible] [illegible] అను ప్రశ్నలకు [illegible] కేంద్రసంఘపక్షమున జవాబులు [illegible] ప్రాయనగోరదను.

ఇట్లు
[illegible]

ప్రామిసరీనోట్లు

[illegible]
నోట్లు ౧౦౦ కి [illegible]
గోలకొండ పత్రిక, హైదరాబాదు.

ఆత్మార్పణము

ఆత్మౌపమ్యేన సర్వత్ర సమంపశ్యతి యోర్జున
సుఖంవా యదివాదుఃఖః సయోగీపరమోమతః॥ —శ్రీమత్ భగవద్గీత

తనకు కష్టసుఖముల విషయమున నెట్టి కోరిక యుండునో యదే ప్రకార మితరులకును వాంఛలుండును గదా యని భావించి అన్నిటను సుఖ దుఃఖములందును సమానముగా నెవడు వర్తించునో వాడే నిజమగు సత్తమయోగి. అని గీతయందు ఆరవ యధ్యాయములో ౩౨ వ శ్లోకమందు బోధింపబడినది. దీనినే క్రీస్తు భగవానుడు "Do as you would be done by" నీ విషయమున నితరులెట్లాచరించుకొన వలెనని నీవు కోరుదువో యదే బుద్ధితో నీవును నితరులయెడ నాచరించుకొనుము" అను ముద్దు పలుకులతో బోధించెను. ఈసూత్రార్థమునకుగురి ప్రపంచమందెల్లను వెదకి చూచిన అందరి యనుమతిని మహాత్మా గాంధీగారే మిన్నలనియు వారికి మించిన "లోకసంగ్రహ" కర్త లేరనియు విశదమగును. ఇదివరలో మహాత్వముచే నెవరైన వీరిమాహాత్మ్యమును గుర్తింపకుండిన నిప్పుడైనను వారు ఆది హిందువులకై తమ పవిత్ర ప్రాణములను నర్పణ చేయుచున్నారను విషయమైన గమనింపవచ్చును.

పాశ్చాత్య దేశములందు జనీవా, అమెరికా, యింగ్లాండువంటి దూరదేశములందు మహాత్ముని యీ దీక్షను విని యచటి యుత్తమ పురుషులు తహ తహ పడుచుండ నెవరికొరకై వీరు తమ ప్రాణములను పణముగా నర్పించుచున్నారో యే మతము నుద్ధరించి వినాశము కాకుండునట్లుగా తానే నాశనము గాగోరుచున్నారో యట్టి హిందూమతస్థులకు కనికరము రాక యుండునా? ముఖ్యముగా సనాతనుల పై భారమంతయు నిలిచియున్నది. మహాత్ముడు చిరకాలము బ్రదికియుండిన హిందూ మతమేకాక యావద్భారత దేశమేకాక, యావత్ప్రపంచమే లాభముపొందును. ఏలన

శ్లో॥ యస్మాన్నోద్విజతే లోకో । లోకాన్నోద్విజతేచయః ।
హర్షామర్షభయోద్వేగై । ర్ముక్తోయస్సచమే ప్రియః॥ భగవద్గీత.

ఎవనినుండి ప్రపంచము ద్వేజమొందదో, యెవడు హర్షము, కోపము, భయము వీని యాసక్తిచే ముక్తుడో యతడే నాకు ప్రియుడు అని శ్రీకృష్ణపరమాత్మ సెలవిచ్చెను. మన గాంధీగారియందీగుణములన్నియు సంపూర్ణముగా గలవు. అట్టి యుతడు పరమాత్మకు సన్నిహితుడు అనుటలో నెవ్వరైన సందేహింతురా?

హిందూమతము దైనందిన దైన్యతనొందునది గబ్బిలములనంటి వారికి పట్టపగలే కనబడదేమోకాని దిన దినము వినెడివార్తలవలన తెలివిగల ప్రతి హిందువునకు విశదమై పోయినది. ఈ దైన్యతకు ముఖ్యకారణము అస్పృశ్యతా ఘోరపిశాచాచారమే! ఈ యాచార మున్నంతకాలము మత పరివర్తన దుర్వ్యవసాయ పారీణులైన వారికి పనిచులకన, సంతోషము, లాభము కలుగుచున్నది. అస్పృశ్యతా దోషము పటాపంచలైనవాడే అట్టి వ్యాపారమునకు గిరాకీలేక వారు దివాలాతీయుట తథ్యము. వారి వ్యాపారము సాగుగాక హిందూ మతము ధ్వంసమగుగాక, మేమే కొద్ది మందిమి తలుపులు మూసికొని మా పవిత్ర దేవాలయములో నీచపు వాయువును రానీయము అని సర్వంకష్ల సాగరడక్ల యును నామెతెరీతి వాదించు వారితో మా వాదము నిస్సారమనియు జితోస్మి యనుచున్నాము. కాని దైవఘటనంబుచే గాలము మారినది. మారుచున్నది. అందరికిని తెలివి యంకురించుచున్నది. ఆదిహిందువులు మన వట్టి వాక్సమాధానములతో తృప్తిపడరు. వారు కార్యరూపమున మన ప్రేమను ప్రకటింప మనల గోరుచున్నారు. అప్పుడే హిందూస్థానమందు ఒకటొప్పులందును దేవాలయములు తెరవబడినవి. ఆది హిందువులకు ప్రవేశము కలిగినది. అనేక స్థలములందు చాపకూడుబంతి జరిగినది. కలసి మెలసి భుజించినారు. హైద్రాబాదు నగర హిందువులును వెనక బడలేదని తెలుపుటకు చాల ఆనందము కలుగుచున్నది. ఇదివరకే మూడు దేవాలయములలో మన నగరములో ప్రవేశము కలిగింప బడినది. ఇంకను యితర దేవాలయములలో వారినాహ్వానింప నున్నారని వినుచున్నాము.


సనాతనులీ సమయమందు తమ యౌదార్య గుణమును జూపించవలెను. గాంధీగారుగాని సంఘ సంస్కారులుగాని అస్పృశ్యతా దోష నివారణమందు సనాతనుల యభిప్రాయమున తప్పు ననుసరించినారని యెందుకుగాక. గత సంపాదకీయమందు మేము తెలిపినట్లుగా నిది ప్రధ్వంసాభావ ప్రాగభావ సిద్ధాంతములకుగాని "అత్యంతావచ్ఛేదకా విచ్ఛిన్నా వ్యాప్తి కా"ది తర్క సిద్ధాంతములనుగాని చెటిగి దుమ్ము దుమారమెగరేపు సమయముకాదు. ప్రతివాడును, అనగా ప్రత్యేకము జాతి హిందువును తన యెదపై చేయివైచి తన నమ్మిన దేవుని ధ్యానించి తన యంతఃకరణముతో నిట్లు ప్రశ్నించుకొన వలసినది.

౧ నేను నిజమైన హిందువునేనా!
౨ నిజముగా ఆర్యమతమందు అస్పృశ్యతను శాసించినారా?
౩ నిజముగా శాసించియుండిన ఆదివారకు అనుష్ఠియమా?
౪ పశువుల ముట్టిన, చెట్లను ముట్టిన, రాళ్లను ముట్టిన స్నానము చేయని వాడనైన నేను ఆదిహిందువును పొరబాటుచేతనో తెలిసియో ముట్టినంతమాత్రన సచేల స్నానము చేయుట ధర్మమా? చేసినంతన నేను పవిత్రుడ నగుదునా? చేయకున్న నరకమునకు పోవుట నిజమేనా?
౫ ఆదిహిందువులకు నేనేమి సేవ చేసితిని? చీమల కన్నము పెట్టినమేలా లేక ఆదిహిందువును ముట్టినమేలా?
౬ ఆది హిందువు క్రైస్తవో మసల్మానో అయినదైన నేనతని అప్పుడు ముట్టుదునా లేదా? అట్లైన నతడు హిందువుగానే యున్నప్పుడు కలిగిన తేడాయేమి?

నిజముగా గాంధీమహాత్మునికున్న మించిన ప్రేమ సకలప్రపంచములందెందైన నెవ్వడు కలడా? అట్టి ప్రేమ నిరక్షించుటలో నాకు బాధ్యత యున్నదా లేదా?

ఈ ప్రశ్నలకు మీ నిర్మలాంతఃకరణ మేమి చెప్పునో యా ప్రకార మాచరించుకొనుట పెద్దలు చూపిన మార్గము. కవికుల గురువగు కాళిదాసు ఇట్లు సెలవిచ్చెను.

సతాంహిసందేహపదేషు వస్తుషు
ప్రమాణమంతః కరణః ప్రవృత్తయః॥



స్థానికవార్తలు

గాంధీమహాత్ముని ఉపవాస మొదటిదినము

హాబ్దాలు హైద్రాబాదు నగరమందు ౨౦ తే. నగరకీర్తనముతోజాన, ఇసామియా బజారులోని బట్టలవర్తకుల నద్దికి, వాలంటియర్ వచ్చి నేడుకొనగ, ఉదయము (౯) గంటలకు వర్తకులు తమతమ. కొట్టులను మూసివేసిరి; అట్టిసంధర్భమున, వెండిబంగారము వ్యాపారస్థులైన శ్రీయుత. అరుగొండ లక్ష్మయ్య, మిరియాల నారాయణ, గార్లు మరికొన్ని కొట్టులు మూసివేసిరి, సుమారు రెండు గంటలకు, బట్టలవర్తకులలో (కరుణకంపెని) తెరచియున్నందున బొజ్జం నరసింలు బట్టలకొట్టుతప్ప అన్ని తెర్చివేసిరి. గతయిరువది యిరువదిఅయిదు సంవత్సరములనుండి అమావాస్య సంఘమేర్పడి ప్రతి అమావాస్యకు దుకాణములు మూసివేయుపద్ధతి యుండెను. యేమికారణమో తెలియదు. ఇప్పుడుకొన్ని అమావాస్యలనుండి వర్తకులు తమ దుకాణములు మూసివేయుటలేదు. ఐకమత్యములేని కారణమనసే, నిన్నటిఆదర్శనము. ఆ బజారువారందరు దుకాణముల మూసినప్పటికి వారు అమావాస్య దినము మూసివేయకున్నను, వీరు యిన్ని సంవత్సరములుగా ఐకమత్యముతోనుండి యిప్పుడు చీలిపోవుట దుఃఖకరము, శ్రీరంగ సాబయ్య, బొజ్జంనరసింలుగార్లు ప్రజాసేవయందుఆసక్తులైయుండగ, ఇట్లు జరుగుట విచారకరము, ఇప్పుడైన రాబోవు అమావాస్య వర్తకులకు నూతన సంవత్సరము మొదలుకొని మళ్లీ అమావాస్య సంఘము ఏర్పాటుగావించి హిందూసంఘమునకు వన్నెతేగలరని నమ్ముచున్నాము.

ఇట్లు
బట్టలుకొనువారు

రెండురూపాయలకై రెండు కత్తిపోట్లు

రాయచూరు పట్టణమందు హైదర్‌అలీ అను నొక పఠాణ్ ప్యాను జపార్ యను అరబ్బునొద్ద నుండి రెండు రూపాయలు అప్పుతీసికొని యుండెను, హైదర్‌అలీ ఒక హోటల్ యందు చాయ్ త్రాగు చుండగా జపార్ అక్కడికి వెళ్లి తన పైకము తనకిమ్మనియెను, వెంటనే వారిరువురు పోట్లాడుకొని పటానిని చేసికొల్లుకొనుటను చూచిరి. అప్పుడు అరబ్బుకేన జాంబియాతీసి వానిని రెండుపోట్లు పొడిచి పారిపోయెను హైదర్‌అలీ దవాఖానలో నున్నాడు, అరబ్బు గిరఫ్తారయియున్నాడు.

భండార్కర్ సంస్థ

మహాఘనత వహించిన నిజాం ప్రభుత్వముగారు స్థాపింపబడిన సంస్థకు ౨౫,౦౦౦ రూపాయలు విరాళము నొసంగిరి. అయినకిట్టుబ్బిటునందు పేరిమీదుగా నొకగొప్ప భవనము గ్రంథాలయము కొరకై కట్టబడును.

ఈత

హైద్రాబాదునందలి సుప్రసిద్ధ ఈతగాడగు శ్రీయుత జగన్నాధముగారు ఇంతకు పూర్వము ౩౪ గంటలలో హుస్సేన్ సాగరమునందు ౪ చక్కర్లుకొట్టి అంతపూర్వ మున్నరికార్డును మిరచగలిగెను. ఇప్పుడు మళ్లీయతడు హుస్సేన్‌సాగరమందు ౧౨ గంటలలో ౬ చక్కర్లు కొట్టునట. శ్రీయుత రాజాబహద్దూరు కోర్వాల్ వెంకటరామ రామరెడ్డిగారు అధ్యక్షత వహింతురు.

గాంధీమహాత్ముని యెరవాడ జైలునుండి వదలరు.

సెప్టెంబర్ ౨౦వ తేదినాడు హోంగుగారు అ సెంబ్లీలోనీప్రకారము ప్రకటించెను. మిత్రీగా మను నిదేవిషయమును స్టేటుకౌన్సిలులో చెప్పెను. "ఇదివరలో ౧౬వ తారీఖునాడు గాంధీగారి యు పవాసము ప్రారంభమైనవెంటనే వారిని జైలునుం డి కొన్ని నిర్బంధములతో వదలుదుమని తెలిపి యుంటిని. మాయభిప్రాయమున వారికి ఆదిహిం దువులతో సంప్రతించుట కవకాశ మిచ్చివిన్నై యుండెను. గాంధీగారివ్వాడీ ప్రకారము తంతియి చ్చినారు. "ప్రభుత్వమువారినిశ్చయమును నిన్న జే చాల విచారముతో వింటిని. కొన్ని నిర్బంధ ములతో నన్ను వదలుటకో తెలియునట్టివారి యింటి లో నుంచ నిశ్చయించితిరని తెలిసినది. ఈ పద్ధ తివలన నాకును చాలశ్రమ, మీకును చాలాద్ర వ్యనష్టము, కష్టమునుకలుగును. నాకు కష్టమేల ననెను యేనిర్బంధములకు కట్టుబడశక్తుడనుగాను నేనేస్థలములలో సంచారము చేయవలసివచ్చునో తెలియదు. కావున ప్రభుత్వమువారు నన్ను క్ర మపెట్టవలసినవసరములేదని తెలుపుచున్నాను."

ప్రభుత్వమువారి తంతివార్తను విచారముతో వినినారు గాంధీగారికి రుచింపని షరతులను వారి పై మోపగోరము. కావున వారిప్రార్థనప్రకారమే వారికి ఎరవాడజైలులో క్రమకలుగనట్లుగానుం చుదుము. కాని ఆదిహిందువులతో సంప్రతించు విషయములో వారికి కావలసినంత అనుకూలము కలిగించబడును. ఇకముందు జరుగు పరిస్థితులలో మార్పులు గలుగకుండిన గాంధీగారితో కలువవ చ్చినవారితో మాట్లాడుటకుగాని ఉత్తరప్రత్యు త్తరములు చేయుటకుగాని అనుకూల మేర్పాటు చేయబడును.

యావద్భారతి
ఆదిహిందువుల తీర్పు

కరాచీలోను, సంయుక్త రాష్ట్రములోను, అల హాబాదులోను, నాగపురములోను, ఢిల్లీలోను, లాహోరులోను, దక్షిణమున గుంటూరు లోను నెల్లూరులోను, బెజవాడలోను, బొంబా యిలోను, ఆదిహిందువుల సభలుజరిగి యేకగ్రీవ ముగా తమకును యితరహిందువులకును భేదము లేదనియు, తమకు ప్రత్యేక నియోజకవర్గములు వద్దేవద్దనియు తీర్మానములు చేసినారు.

ఆదిహిందూనాయకులు

యం. సీ. రాజాగారు మొదలుకొని, రా॥బ॥ శ్రీనివాసన్‌గారును, శివరాజుగారును మున్నగు బొంబాయి నాయకులనేకులు గాంధీగారియందు విశ్వాసమును ప్రకటించి ప్రత్యేక నియోజకవర్గ ముల ప్రాతికూలతను ప్రకటించిరి.

ఆదిహిందూ సాంఘిక సేవాసమితి

౨౨వ సెప్టెంబరు ౧౯౩౨ తేదిన స్వామి రామ హనుమాన్‌ ధర్మశాలలో శ్రీ శివనముల ఆదిహిందూ సాంఘిక సేవాసమితియొక్క ఆవిర్భావసభ జరుగునట్లు నిశ్చయించెనది. యిదివరకు ఆదిహిందువుల మొదలై ఆలోచన జరుగునట్లు తెలిపినది.

కొప్పల్ శాసనములు

శ్రీయుత వాయ్‌జె రావు శాస్త్రిగారు యీ శాసనవిష యమై ఎక్కువ శ్రద్ధపుచ్చుకొను చున్నారట. యీ శాసనము లవలన కన్నడ రాజ్యవిస్తరము బాగుగ నిర్ణయింప వచ్చునట. వీరు యీ శాసనములు కన్నడముల్లోనుంచి లిపిత్రాసి యుం డగా వానిని ఫోటోగ్రాఫుతీసి వానిమీద శోకమంచి వ్యాస ముసుగూడ వ్రాసి పత అర్కియాలాజికల్ శాఖావారికి పంప కొనియున్నారట.

బహుమాన ప్రదర్శనము

మిస్ మానింగు ప్రాథమిక బాలికా పాఠశాలయొక్క సాంవత్సరిక దినము సెప్టెంబరు ౧౬వ తారీఖున రెడ్డిహాస్టలు నందుజరిగెను, శ్రీ మహారాజా సర్ కిషన్ ప్రసాద్ బహద్దూర్ గారు అధ్యక్షతవహించిరి. మొట్టమొదలు చిన్న బాలికలుకో లాటముచేసి అందరిని మెప్పించిరి. తరువాతవారు "తులసీ పూజ" యను ఆంధ్రనాటకమును ప్రదర్శించిరి. సభ్యులం దరు నాటకముజూచి అపరిమితానంద భరితులైరి. గౌరవ కార్యదర్శిగారగు ఓబల్‌రెడ్డిగారి సతీమణి సరదారినుక నుండి తమ సంఘరిపోర్టును ఉత్సాహభాషయందు చదివిరి. తరు వాత రామస్వామి నాయుడుగారి భార్యగూడ సగముపర్దా వెనుకనుండి తమరి పోర్టు ఆంధ్రము న జ ది తెను కొని రెండు నివేదికలు ఏమాత్రము వినబడలేదు. అంత శ్రీయుత పీకేగారి సతీమణి పరదా వెలుపలనుండి తమపాఠశాల ౪౫ సంవత్సరములనుండి నిర్విఘ్నముగా పనిచేయు చున్నదనియు మహారాజా కిషన్‌ప్రసాద్ గారి తాతగారుగూడ ఎక్కువసహా యముచేయు చుండిరనియు తెలిపిరి. అంత మహారాజయ్యగా మహారాజాగారు హాలు పక్కరమున బాలికలకొరకై ౧౦౦ రూ పాయలు పెట్టి వెళ్లిరి. కార్యక్రమము సుమారు ౨ గంటలకు మొదలై ౯ గంటలకు అంతమయ్యెను. ఇట్లువారు ౪ దినము లుప్రత్యేకము స్త్రీలకొరకై రెడ్డిహాస్టల్ నందు ఆదేకార్య క్రమముతో గణేశమేలాను జరిపిరి. తరువాత గణేశుని గండి పేటచెరువున నిటగలిపి వచ్చిరి.

బెంగుళూరుయాత్ర

దసరా సంకీర్త్యమున నిజాంకాలేజినుండి బెంగుళూరు నకు కొందరు నిజాంకాలేజి విద్యార్థులు (౫౦ సుమారు) వెళ్ల నున్నారు. ప్రొఫెసర్ రాఘవన్ గారు తదితర ప్రొఫెసర్లుగూడ వెంటబోవ నున్నారు. ఖర్చులు ౨౫ రూప్యములు కల్గారు. ఇష్టమున్నవారు పోయి సెక్రటరీకి పేరును వైకమునిచ్చ వచ్చును.

ఇండోర్ దేవాలయ ప్రవేశము
ఆదిహిందువుల కొరకు

లావణ్యరులోని దేవాలయములన్నింటిలో పెద్దదైన శివాలా దేవాలయముయొక్క దేవాలయ సంఘమువారు ఆది హిందువులా దేవాలయములో ప్రవేశింపవచ్చునని సెలవిచ్చి యున్నారు ఈదేవాలయములో ఆదిహిందువులు తక్కువ హిందువులతో పాటిగా ప్రార్థనలుచేయుటకువాక్కు ఇయ్య బడియున్నారు.

నరకేసరి జ్యోతిష్యము

పరీక్షార్థము ఉచితము

మీరు ఫలము తెలుసుకొనుటకు ఉత్తరము వ్రాయువేళ ను సమయమును తెలిపిన భూతభవిష్యద్వర్తమాన ఫలమును ఉచితముగా కొన్ని ఫలములు సూచించెదము తపాలాలు పెళ దలుగుఖర్చులకుగాను ౦౼౨౼౦ తొమ్మిదణాలచీట్లు పంపవలె ను. మేము సూచించినఫలము తృప్తికనపడినయెడల భవిష్య త్తునుగురించి మూడుప్రశ్నలకు రు ౧ రెండుసంవత్సరములఫల మువ్రాయుటకు రు ౩ లు పూర్తిగా ఆయుః ఫలమునకు రు ౫ లు స్వయముగావచ్చి విచారించువారు ఒకరూపాయి మాత్రము చెల్లించవలెను.

చిరునామా ఉ॥ యస్. ఆచార్య 510-A లసకెన్స్ ఒడాళు (లసకెన్స్ హెడ్ పోలీసుస్టేషన్ వద్ద) హైదరాబాదు (దక్కన్)

శ్రీశైల జీర్ణోద్ధారనిధి

బహుమతులు పంచిపెట్టబడును

ఒక రూపాయ మాత్రమే! చందా ధనము ఒక రూపాయమాత్రమే!!!

౨,౦౦,౦౦౦ చందాదారులు చేరిన తోడనే ప్రతి చందాదారునకు ఛాయాపట సహిత శ్రీశైల చరిత్రము బహుమానము రు. ౮౦,౦౦౦ ల మొత్తమునకు బహుమానము లొసంగబడును

బహుమానముల వివరము

౧వ బహుమానము	రు. ౨౫,౦౦౦		రు. ౧౦౦౦	బహుమానము	౩
౨వ	,,	,, ౨౦,౦౦౦	,, ౫౦౦	,,	౪
౩వ	,,	,, ౧౦,౦౦౦	,, ౨౫౦	,,	౮
౪వ	,,	,, ౫,౦౦౦	,, ౨౦౦	,,	౧౬
౫వ	,,	,, ౩,౦౦౦	,, ౧౦౦	,,	౧౬
			,, ౫౦	,,	౩౨
			,, ౨౫	,,	౧౪౪

చేరిన మొత్తము ననుసరించి బహుమతుల మొత్తములు సంఖ్యలు హెచ్చు తగ్గులు చేయబడును. టిక్కెట్లు (గూపు లుగా నమ్మబడును. ప్రతి గ్రూపులోను ఎ. బి. సి. డి. యి. అను గుర్తులుగల ఒంటి టిక్కెట్లు ౫ వుండును. ఒక రూపాయ వెలగల ఒంటి టిక్కెటునకు ఛాయాపట సహిత శ్రీశైల చరిత్రాంశము ఇయ్యబడును. ప్రతి గ్రూపులో ౫ ఒంటి టిక్కెట్లు వుండును గ్రూపు టిక్కెటుకు రాబడు బహుమానము ౫ ఒంటి టిక్కెట్లకు పంచిపెట్టబడును.

రాబడు నిలువ మొత్తమును శ్రీశైలము, హాటకేశ్వరము, శిఖరేశ్వరము పంచాంద గోపుర మంటపముల జీర్ణోద్ధార మునకును, పిటి పోకర్యములకును, మార్గముల అభివృద్ధికిని, వాహనములు చేయించుటకును ఉపయోగింప బడును. టిక్కెట్లు కలయువారు క్రింది చిరునామాలకు వ్రాయుడు

గోలకొండ పత్రికాలయము,
హైదరాబాదు దక్కన్.

లేక పాణ్యం రామయ్యా వకీలు,
అధ్యక్షుడు శ్రీశైల పరిపాలన సంఘము,
కోవెల కుంట్ల. కర్నూలు జిల్లా.

హైదరాబాదులో ఆదిహిందువుల దేవాలయ ప్రవేశము

(స్వకీయ విలేఖరి)

నిన్న టిదినము సాయంకాలము గౌలిగూడ రామమందిరములో షుమారు రెండువేలకుపైగా స్త్రీ పురుషులును గాంధిమహాత్ముని దీర్ఘాయుష్యమును గురించి శ్రీరామచంద్రుని ప్రార్థించుటకై ప్రార్థనాసభ గావింపబడెను. సభలో ౫౦౦ లకుపైగా ఆదిహిందువులు వచ్చియుండిరి. ఆదిహిందువులందరును భజనపూర్వకముగా దేవాలయములలో ప్రవేశించి శ్రీరామచంద్రమూర్తికి తాము తమవెంట తెచ్చిన పూలు, పండ్లు, కొబ్బరికాయలు నైవేద్యముగా తమ చేతులతో తెచ్చిన పూలహారములు సమర్పించి భజనచేసిరి. అందరును వారిని సోదరభావముతో ఆదరించిరి. [illegible] ఆదిహిందువులే వచ్చి [illegible] మాసిరనియు [illegible] పూలుమాత్రము తీసిరనియు, [illegible] ప్రకటనలను వ్రాసినారు. [illegible] ఆదిహిందువులుండిరని [illegible] తెలియు [illegible] ఆదిహిందువు [illegible] హిందువులే కారు. [illegible] తెలియును మనకు.

వామన నాయకుగారి యీ సాహసము అందరకును [illegible] కలదయును. [illegible] గాంధిమహాత్ముని [illegible] ఆదిమహాత్ముని రక్షించుటకు [illegible] ప్రత్యేక [illegible] ఆదిహిందువుల [illegible] ఆదిహిందువులు హిందువులతో [illegible] మార్గముగా [illegible] అందరును [illegible] గంటలకు ముగిసెను. [illegible] భజన చేసిరి.

జంగ్లీ విఠోబా దేవాలయ ప్రవేశము

జంగ్లీ విఠోబా దేవాలయమునందును ఆదిహిందువులకు ప్రవేశము [illegible] వామననాయకుగారు సభలో తెలిపిరి. [illegible] దేవాలయములలో ఆదిప్రవేశం [illegible] యిచ్చుటకు సంభాషణలు జరుగుచున్నవని వినుచున్నాము.

పన్నాలాల యింటలో [illegible] ప్రార్థన

సుప్రసిద్ధమైన [illegible] పన్నాలాల యింటిలో నిన్న ౧ గంటవేళ మహాత్మాగారి [illegible] పూజ జరిగెను. స్త్రీ పురుషులు వచ్చియుండిరి. [illegible] అందరితోపాటు [illegible] ప్రార్థన చేయుటలవా [illegible] ప్రతిదినము జరుగుచున్నది.

వామననాయకుగారు మహాత్మాగారి యీ అస్పృశ్యతా నివారణ సంకల్పమును గురించి ప్రశంసచేయుచు అందరును తమ [illegible] గాంధిగారికి సమర్పించునట్లు ప్రార్థింపవలెనని కోరిరి మా॥ సిరాజల్ హసన్ [illegible] మా॥ [illegible] ప్రశంసించిరి.

సెలవు

శ్రీయుత కరమేకర్ గారు సెలవుగైకొని [illegible] చున్నారు. వారు మూడునెలలు సెలవు [illegible] శ్రీయుత [illegible] గారు పనిచేయుదురు.

ఉద్యోగుల మార్పులు

(౧) మౌల్వీ [illegible] గారు [illegible] చేయుచున్నారు.

(౨) మౌల్వీ సయ్యద్ [illegible] గారు మౌల్వీ మహమూద్ [illegible] బడిరి.

(౩) మౌల్వీ సయ్యద్ [illegible] గారు (వరంగల్ జిల్లాలో [illegible] పనిచేయుచుండినవారు) [illegible] మౌల్వీ [illegible] నియమింపబడిరి.

చనిపోవుట

యన్. [illegible] బహాదూర్ గారు [illegible] చనిపోయిరని తెలుపుటకు చింతించుచున్నాము.

గృహప్రవేశము

[illegible] బహాదూర్ గారు శ్రీయుత [illegible]

[illegible]

[illegible]

ఈ [illegible] తెలియుచున్నది.

ముద్రాలయము

గోలకొండపత్రికా ముద్రాక్షరశాలయందు పలువిధములైన అచ్చుపనులు, [illegible] తెలుగు, ఇంగ్లీషు, అందముగా ముద్రింపబడును. గ్రంథములు, శుభపత్రికలు, కరపత్రములు, రశీదులు, ఫారములు, టిక్కెట్లు మొదలగునవియు, బ్లాకుప్రింటింగు, సర్క్యులర్, నంబరింగు, రూలింగు మొదలగు పనులు చేయబడును. ముద్రణావసరములకు తగినట్టి అనుకూలముగా [illegible] చేయబడును.

గోలకొండ పత్రికా ముద్రాలయము
త్రూపుబజారు, హైదరాబాదు

H. E. H. The Nizam's State Railway
మహాఘనతవహించిన నిజాం స్టేట్ రైల్వే

ప్రకటన

౧౯౩౭ అక్టోబరు ౧౯వ తేది మంగళవారము నుండి అక్టోబరు ౩౦వ తేది శనివారము వరకు రెండుదినములు కలసి నిజాం రైల్వే లోకల్ బుకింగ్ [illegible] త్రూబుకింగ్ మొదటి, రెండవ, మూడవ తరగతుల తగ్గింపు రిటర్న్ టిక్కెట్లు క్రిందివిధముగా ఇవ్వబడును.

మొదటి, రెండవ తరగతులు	ఒకేమార్గమునకు ౧౦౦ మైళ్లకు మించిన దూరమునకు	౧ ౧/౩ సింగల్ కిరాయ
మూడవ తరగతి	,,	౧ ౧/౨ సింగల్ కిరాయ
మొదటి, రెండవ, మూడవ తరగతులు	ఒకేమార్గమునకు ౧౦౦ మైళ్లలోపు కు అంతకుతక్కువ దూరమునకు	౨ సింగల్ ప్రయాణముల కిరాయలకు తక్కువైన మొత్తం ౧౦౧ మైళ్లకు ఇచ్చు తగ్గింపు లెక్క ప్రకారం

ఈ రైలుమార్గమున ఇంటర్ క్లాసులకు తగ్గింపు చేయబడదు
౧౦౧ మైళ్లకు తగ్గింపు రేట్లు క్రిందివిధముండగలవు

	రు.	అ.	ప.
మొదటి తరగతి	౧౬	౧౨	౦
రెండవ తరగతి	౮	౬	౦
మూడవ తరగతి	౨	౧౨	౦

ఈ రిటర్న్ టిక్కెట్లు ౧౦వ తేది నవంబరు ౧౯౩౭ మధ్యరాత్రివరకును ప్రయాణము చేయుటకు ఉపయోగించును.

ఇతరవివరములకు ఇతర రైల్వేల తగ్గింపు విషయములకును స్టేషనుమాస్టరులను గాని లేక క్రింది యడ్రసు వారిని గాని విచారింపవచ్చును.

డి. బి. ట్రేవర్,
(ఆజ్ఞచేత)
చీఫ్ కమర్షియల్ మ్యానేజర్

చీఫ్ కమర్షియల్ మ్యానేజర్ ఆఫీసు
సికింద్రాబాదు (దక్కన్)
తేది ౧౬ సెప్టెంబర్ ౧౯౩౭

గాంధీమహాత్ముడు జమునదాసు మెహతాగారికి తంతివార్త నంపుట

భగవత్ప్రేరణ వలననే నేను యీదీక్షను

బూనదలచితినిగాన దీనినిమార్చజాలను

"నేను భగవత్ప్రేరణవలననే యీ దీక్షను బూనదలచితినిగాన దీనిని మార్చజాలను. నేను జీవించియుండుటయే భగవదుద్దేశ మగునెడల నేను బూనినను గూడ భగవంతుడు నాప్రాణములను కాపాడక మానడు."

అని గాంధిమహాత్ముడు కరాచీ మ్యునిసిపలు సంఘాధ్యక్షుడగు జమ్షెదు మెహతాగారికి తంతివార్త నంపెను.

ఉపవాస వ్రతమును ౨౦ వ తేదీని ప్రారంభింపవలదు. కొంత గడువు నొసగవలెనని మెహతాగారు మహాత్మునకు తంతివార్త నంపగా మహాత్ముడీటుల ప్రత్యుత్తరమునిచ్చెను.

మహాత్ముని జవాబు

రాజగోపాలాచారి గారికి

"వచ్చినచో చూచెదను"

"భయపడ నవసరములేదు. నిమ్నజాతులకొరకై ఒక మిత్రుడు సత్యాగ్రహ మొనర్చుటకు దేవుడు అవకాశమిచ్చినందుకు మీరు సంతసింపవలసి యున్నది. ఉపవాసము ప్రారంభించు దినము మార్చుటకు వీలులేదు. మీరు అనుమతి బడయగల్గినచో జెయిలులో జూడ నంగీకరింతును." అని గాంధిజి సి. రాజగోపాలాచారి గారికి తంతివార్త నంపిరి. ఉపవాసము ప్రారంభించుటైన వాయిదా వేయవలెనని ఆచారిగారు కోరియుండిరి.

చిత్రగుప్తునిలెక్కలలోపొరపాటు

యమలోకమునుండి

వాపసువచ్చిన మనుష్యుడు

మొన్న సెప్టెంబరు ౧౩ నాడు లాహోరు నగరములోని గవాల్ మండిలో తేజా అనువాడు మరణించెను. అతనికి చాలకాలమునుండి రోగము ముదురుచుండెను. తుదకు డాక్టర్లు ఆశలువదలిపోయిరి. మంగళవారమురాత్రి ఈతేజా చచ్చెను. అతనిశవమును బయటపెట్టి యింటివారందఱు రాత్రియంతయు రోదనముచేసిరి. ప్రాతఃకాలమున శవమును పాడెపై బెట్టగా. "రామ్, రామ్" అని జపించుచు తేజాలేచికూర్చునెను. కూర్చుని యిట్లుచెప్పెను.

"నేను వైకుంఠముపోతిని అచ్చటలెక్కలుజూచి అతడే నీవుకావు మేముకోరినది. నిన్ను పొరపాటుతో వట్టుకొనివచ్చినారు. నిన్ను మరలపంపుదుము. నీవు యికమీద సన్యాసిగా జీవించుచుండుము. అని నాకు చెప్పినపిరి."

ఈ తేజా ఆదేశికారమువ్వుడు కాషాయవస్త్రములుధరించి సన్యాసులలో కలిసిపోయినాడు. అందఱును యీయావింతనుజూచి యాశ్చర్యపడుచున్నారు.

డివెలెరాగారును గాంధీగారును వింతమనుష్యులు

జె. ఏ. స్పెండరు న్యూసుక్రానికలు పత్రికకు

లేఖను పంపుట

"ఈవింతమనుష్యులు (డివెలెరా-గాంధీగార్లు) యిట్టి వింతచర్యలను సలుపుచుండగా ప్రపంచపరిపాలనము చాలకష్టమేయగుచున్నది. ఇట్టివింతమనుష్యులు పరిపాలనావిధానమును హేతువాదమునుగూడ స్తంభింపజేయుచున్నారు. ఇట్టివారితో సహేతుకమగు సంబంధమును నెలకొల్పుట దుర్ఘటముగానేయున్నది.

డివెలెరాగారు మనకుమిక్కిలి అయిష్టకరమగు స్థితిని కలుగజేసిరి. మనము ఆయనతో సహేతుకముగా వాదించుటకు ప్రయత్నించితిమి. ఏది న్యాయమైన ఒడంబడికయని మేముభావించితిమో దానిని భంగపరుచుటకు సహాయికమగు వాదమునే ఆయన మరల మరల ప్రారంభించుచుండెను. అయిర్లండుప్రజలకు అన్నవస్త్రములు లభింపకుండచేసి వారిని దరిద్రులనుగావించి ఆరీతిగా మనలను అపఖ్యాతిపాలు చేయవలెనని డివెలేరాగారు ప్రయత్నించుచున్నారు.

గాంధిగారు నిరశనవ్రతమును బూనిప్రాణములను వదలుటకు నిశ్చయించిరి. ఆంగ్లేయుడు పరోపకారనిరతుడుగాన యీ స్థితి అతనికి చాల కష్టతరముగానున్నది. తన యావజ్జీవమును గాంధిగారు అస్పృశ్యులకొరకు పనిచేసియుండిరను కారణమున ఆంగ్లేయులపుడు అస్పృశ్యులకు కొంత ఉపకారమును చేయగోరుటచే గాంధిగారు ప్రాణములను వదలబూనిరి. ఇట్టి మనుష్యులతో మనమెటుల పనిచేయువలనో తెలియకున్నది. మీరే సమస్యను పరిష్కరింప వలెనని మనము గాంధిగారిని కోరగా అది తనవలన కాలేదని ఆయన చెప్పెను. ఇట్టిస్థితిలో మనము లొంగినచో చివరకుదీని పర్యవసానమేమగును! అని స్పెండరుగారువ్రాసిన లేఖ న్యూసు క్రానికలు పత్రికలో ప్రకటింపబడెను.

గాంధి మహాత్ముడు విడుదల చేయబడవచ్చును

నిమ్నజాతుల ప్రాతినిధ్యమునుగూర్చి గాంధిమహాత్మునికిని హోరు, మాగ్డనాల్డుగారలకును జరిగిన ఉత్తరప్రత్యుత్తరములు శాసనసభ్యులకు సాయంత్రం 8 గంటలకు తెలియజేయబడెను. తక్షణమే వారందరు సమావేశమై విచారించి రేపు అడ్జర్న్మెంటు తీర్మానము ప్రతిపాదింపబడవలెనని యందరును తలచుచున్నారు. ఆ తీర్మానమును కె. సి. నియోగిగారో, సి. యస్. రంగయ్యర్ గారో, బి. దాసుగారో ప్రతిపాదించెదరు.

౨౦ తారీఖున మహాత్ముడు నిరసనవ్రతము ప్రారంభింపగానే ప్రభుత్వమువారాయనను విడుదలచేసి సబర్మతీ ఆశ్రమమునకుతీసికొనిపోయి విడుతురని శాసనసభలోని అనధికారసభ్యు లనుకొనుచున్నారు. మహాత్ముడిట్లు చేయుటవలన రాజ్యాంగ సమస్య విషయమై పరిష్కారమెట్లు జరుగునా యువి రాజకీయములలో శ్రద్ధగైకొనువారు విచారించుచున్నారు.

మహాత్ముడు అక్టోబరు 20 తారీఖు వరకు ఉపవాసము చేయకలుగు ననియు ఈ మధ్య వివిధ సంఘముల వారు చేరి పరిష్కారము చేసికొనుటకు అవకాశముండుననియు యిక్కడ తలంపబడుచున్నది. తనకు న్యాయముగా రావలసిన ప్రాతి నిధ్యముకంటె హెచ్చు యిప్పించుటకు మహాత్ముడు సంసిద్ధుడై యున్నాడు. గనుక నిమ్నజాతులు యిందు విషయమై ఏకీభావము కలుగుట సుకరమని గూడ తలంపబడుచున్నది.

నాగేశ్వరరావు రాజగోపాలాచారిగార్ల ప్రకటన

ఈనెల ౧౮ వ తేదీ ఆదివారమునాడు ప్రార్థనలను సలుపవలెను

బ్రిటిషు ప్రభుత్వమువారు చేసిన సాంఘిక సమస్యాప రిష్కారమువలన అస్పృశ్యులనబడు మన సోదరులు హిందూ సంఘమునుండి విడదీయబడుటయను మహానర్థము తటస్థిం చుచున్నది. అస్పృశ్యతా నిర్మూలనమునకు సంఘ సంస్కర్తలు ప్రయత్నించుటకుగూడ చాల విరోధము కలు గును గాన యీఆపదనుండి హిందూసంఘమును కాపాడు టకు తగిన ప్రయత్నము జరుపవలెనని నిరశనవ్రతమును జూని ప్రాణములను వదలుటకు మహాత్ముడు దీక్ష బూనెనను విషయము అందరికిని తెలిసియేయున్నది.

ఈ కారణమును ఏ సంకల్పముతో భారతదేశ మంత యును సంక్షోభితమై యున్నదియో ఆ సంకల్పము ఘోర దీక్ష ను మహాత్ముడు జరుపకుండ చేయుటకు గట్టి ప్రయత్నములు జరుగుచున్నవి. కావున యీనెల ౧౮ వ తేదీ ఆదివారము నాడు సాయంకాలము ౬ గంటలకు ప్రతి గ్రామమునందును బహిరంగసభలను జరుపవలెను. ఆసభలలో మొదట మౌన ముగా ప్రార్థనలను సలుపవలెను. పిమ్మట ఈక్రింది తీర్మానము ను ఆమోదించవలెను.

"......గ్రామవాసులు బహిరంగసభను జరిపిరి. గాంధిమహాత్ముడు ప్రభుత్వమువారికి వ్రాసినలేఖలో వెల్లడించిన దారుణదీక్షను గూర్చి భారతదేశీయు లందరితోపాటు యీ సభవారు గూడ చాల ఆందోళనమును దుఃఖమునను మునిగి యున్నారు. ప్రభుత్వమువారు చేసిన పరిష్కా రమును సవరించుటవలన యీ విపత్తు తొలగు గాక యని కోరుచు భక్తిపూర్వకము నాసభవారు భగవంతుని ప్రార్థించు చున్నారు. ఒకవేళ గాంధి మహాత్ముడు నిరశన దీక్షను ప్రారంభించుటయే తటస్థించిన యెడల అస్పృశ్యులనబడు మన సోద రులను హిందూసంఘమునుండి విడదీయుటకు ప్రభుత్వమువారు చేసిన యేర్పాటును వారు మరల సవరించుట తప్పనిసరి యగునట్లు దేశీయులందరును ఏకగ్రీవముగా తమ అభిప్రాయమును వెల్లడింప గలుగుదురనియును దాని ఫలితముగా మహాత్ముని ఉపవాసదీక్ష త్వరలోనే విరమింపబడగలదనియును యీసభవారు ఆశించుచున్నారు. ప్రస్తుతము యీ దేశమున ముంచివేయుటకు సిద్ధమగు చున్న యీ పెను ప్రళయమునుండి యీదేశమును కాపాడవలెనని యీ సభవారు నిశ్చల నిష్కళంక భక్తితో సర్వేశ్వరుని ప్రార్థించుచున్నారు"

అని తీర్మానమును సభలలో ఏకగ్రీవముగా నామోదింపవలెను. సభలలో పెద్ద ఉపన్యాసములను జరుపగూడదు. సభలలో నందరును నిశ్చలభావముతో శాంతముగా నుండవలెను. అధ్యక్షుడు యీతీర్మానమును చదువవలెను. సభ్యు లందరును లేచినిలచి మౌనముతో ఆ తీర్మానము నామోదింపవలెను. అన్నివర్ణములవారును అన్ని జాతులవారును వృద్ధులు గూడ ఆవాడు ముఖ్యముగా ప్రతిపట్టణమందును ప్రతిగ్రామమునందును యీరీతిగా బహిరంగసభలను జరుపవలెను.

ఈ ఆవశ్యకత ప్రాముఖ్యమును బట్టియు సభలు యీ రీతిగా శాంతముగా జరుపబడుటవలనను ఉద్యోగులు యీ సభలకు ఆక్షేపణను కలిగింపరని నమ్ముచున్నాము.

"ఈనెల ౨౦ వ తేదీ మంగళవారము నాడు మహాత్ముడు నిరశనవ్రతమును ప్రారంభించును. గాన ఆనాడందరును నిరాహారులుగానుండి మహాత్ముని దారుణదీక్షనుగూర్చి ఆలోచించుచు ఇతర చింతలు లేకుండ ఏకాగ్రతతో భగవంతుని ప్రార్థింపవలెను" అనియేము ప్రార్థించుచున్నాము."

అని శ్రీయుత కాశీనాథుని నాగేశ్వరరావు గారును శ్రీమాన్ సి. రాజగోపాలాచారి గారును కలసి ప్రకటించిరి.

నిమ్న జాతులకు దేవాలయముల తలుపులు తెరవవలెను

వంగరాష్ట్రీయ నాయకుల విన్నపము

శ్రీయుతులు రామానందచటర్జి, జె. యమ్. బోసు, తులసి గోస్వామిగార్లు, శ్రీమతి సరళాదేవి చౌధరాణిగారు సేనగుప్తగారి పత్ని మరి ౩౦ మంది ప్రముఖుల సంతకములపై ఈ క్రింది విన్నపము ప్రకటింపబడినది:—

మహాత్ముని ప్రాయోపవేశ సంకల్పము నాగరిక ప్రపంచము నంతయు కలవరపరచినది. మహాత్ముని సంకల్పము మాక్డానాల్డుగారి పరిష్కారము నందలి దుష్టోద్దేశమును బయలుపుచ్చుచున్నది. అంతేకాక హిందూసంఘమును అగ్నిపరీక్షకు లోనొనర్చినది. కావున మహాత్ముని పట్టుదల బ్రిటిషుప్రభుత్వము వారిచేత గౌరవింపబడినను కాకున్నను హిందూసంఘమును మేల్కొలుప గావింపబడినదనియు గుర్తెరుగవలెను.

వంగరాష్ట్రము చైతన్యుడు చిత్తరంజనుడు మున్నగు మహాశయులకు జన్మభూమి. నిమ్నజాతులకు కొన్ని సంఘము లను ప్రత్యేకించు ఏర్పాటును ఆపి మొదలిడుటకై వంగ రాష్ట్రము మార్గదర్శకముగ నుండవలెను. కావున అన్ని దేవా లయముల ధర్మకర్తలు తమ దేవాలయములయందు నిమ్నజా తులకు ప్రవేశము నివ్వవలయునని ప్రార్థించుచున్నాము. హిందూ సంఘమును ఈ విధముగ పవిత్ర మొనర్చుటకు సెప్టెంబరు ౨౦ వ తేదీకన్న పవిత్రతరమగు దినము మరొకటి యుండదు."

అస్పృశ్యులు అగ్రవర్ణములు కలిసిచేసిన యజ్ఞము

రత్నగిరిలో జరిగెను

రత్నగిరిలో అన్ని కులములవారును కలిసి పతితపావన మందిరములో నొక యజ్ఞమును చేసిరి. ఈ యజ్ఞములో భంగీకులమువారొకరును చాంబారుకులమువారొకరును మహారుకులమువారొకరు ను, వైశ్యులొకరును, మహారాష్ట్ర బ్రాహ్మణులొకరును వరుసగ కూర్చుండి హోమముచేయుచు యజ్ఞము చేసిరి. కొల్హాపూరులోని యొక మహారాష్ట్ర పండితుడు వేదమంత్రములను చదివెను. వినాయక దామోదర సావర్కారుగారు యజ్ఞమునకు యాజమాన్యము వహించిరి. హిందువులందరును కష్టకాలమం దన్నిందులను సమానభావముతో కలిసి మెలసి వర్తించుచు ఐక్యభావముతో నుండవలెనని యుపన్యసించిరి.

కలకత్తా కాళీదేవి ఆలయము లోనికి అస్పృశ్యులను రానిచ్చుట

కలకత్తా వైదికుల తీర్మానము

సాయంకాలము కలకత్తా వైదికులందరును సమావేశమైరి. కాళీఘట్టమునందు జగద్విఖ్యాతమగు కాళీదేవి ఆలయము కలదు. ఆ దేవాలయము లోనికి అన్ని వర్ణములవారిని రానియ్యవలెను. గాంధిమహాత్మునికి దీర్ఘాయురారోగ్యములు కలుగునట్లు అనుగ్రహింపవలెనని కాళీదేవిని ప్రార్థించుటకు యీనెల ౧౮ వ తేదీ సోమవారమునాడు అస్పృశ్యులును అన్ని వర్ణములవారును కాళీదేవి ఆలయములో సమావేశమై అర్చనలు సలుపవలెను. అను తీర్మానము నామోదింపబడెను.

గాంధిమహాత్ముడు బిర్లాగారికి తంతివార్త నంపుట

ఇది సంతోషింపదగిన సమయముగాని ఆందోళన పడదగిన సమయముకాదు

"ఇది సంతోషింపదగిన సమయముగాని ఆందోళన పడదగిన సమయముకాదు అత్యంతము దైన్యస్థితిలోనున్న ప్రజల ఉద్ధరణముకొరకు కడపటిత్యాగమును చేయుటకు తగిన అవకాశమును భగవంతుడు నాకు కలుగ జేసెను. దూరదృష్టి నదియా నేమి? విషయమునుగూర్చి కాలయాపనము చేయ గూడదు. ముందేమి జరుగునో నేను తెలుసుకొనజాలను గాన మీకు యెట్టి సలహానుగూడ నేనియ్యగలిగిన స్థితిలో లేను. నేటినుండి మీకు సహాయకమ్మగు సలహా నొసగుటకు నేను కేవలము అసమర్థుడను." అని గాంధిమహాత్ముడు పంపిన తంతివార్త జి. డి. బిర్లాగారికి చేరినది.

ఒక హైదరాబాదు వాసి ప్రాయోపవేశము

(ఒక సనాతనధర్మావలంబి)

హైదరాబాదు వాస్తవ్యులగు రాజాబహద్దరు దీవాన్‌బహద్దరు, జి. కృష్ణమాచార్యులుగారు, సిమ్లాలోని శాసననిర్మాణసభలో, శారదాఆక్టును మార్చనియెడల తాము ప్రాయోపవేశము చేసెదనని వక్కాణించిరి. ఇది హైదరాబాదు రాష్ట్రవాసులు మిగుల ఆశ్చర్యముతో వినదగిన సంగతి. వీరు మొదటనుండియు ఈ రాజధానీ నగరమునందున్నవారు. వకీలుగను, ప్రభుత్వాధికారిగను వీరిసామర్థ్యము విఖ్యాతమైనది. వీరు ఎప్పుడును రాజకీయములందు పాల్గొనినవారుకారు. ఇటీవలనే వీరు శాసననిర్మాణసభ (బ్రిటిషు ఇండియా)లో చేరిరి. వీరు సత్యాగ్రహపద్ధతి అవలంబింతురని ఎవ్వరును తలచియుండలేదు. ఆకస్మికముగా వీరీనిశ్చయముచేయుట వీరిప్రకృతి నెరిగిన మహాశయులందరకును సంతాపముకలిగించును. వీరిటీవల పెన్షను పుచ్చుకొనిన తరువాత హైకోర్టులో ముంల వకీలుపని చేయుచున్నారు. వీరు ప్రాయోపవేశ మారంభించుటగొప్ప మొత్తములను ఫీసుగానిచ్చి వీరిపైన గంపెడంత ఆశ పెట్టుకొనియున్న క్లయంటులకు చాలబాధాకరమగును పదిదినముల తరువాత ఇచ్చట జరుగనున్న వకీళ్లమహాసభకు వీరధ్యక్షత నహింపనున్నారని చదివితిమి. బహుశః వీరు ఈ మహాసభపని పూర్తిచేయునిది ప్రాయోపవేశమారంభించరని తలచెదము. సలయన వీరీలోగానే ఈ సత్యాగ్రహపద్ధతి నారంభించినచో స్త్రీదర్శ మహాసభకు భంగము కలుగును. నా యభిప్రాయమున వీరుప్రాయోపవేశము నివ్వుడే యారంభింపక పదియేండ్లపాటు సుఖముగా జీవించియుండి హైదరాబాదునందు వకాలతుచేయుచు ద్రవ్యమార్జించుచుండునట్లును హైదరాబాదు శాసనసభలో ప్రవేశమైనట్టియు, ప్రవేశము కానున్నట్టియు, సాంఘిక చిత్తుశాసనములను ప్రతిఘటించుటయందు తమకుగల పలుకుబడిని ప్రయోగించుచును, దారాపుత్రులక్షేమమునకై నెమ్మదిగా కాలముగడపుచుండునట్లును భగవంతుడనుగ్రహించుగాక!

ఓంతత్సత్

STAMP

Printed and Published by ... Krishna Reddy at the Golkonda power Press, Hyderabad and Edited by K. Balakrishna Reddy